విశాలాంధ్ర గుంటూరు జిల్లా

శ్రీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న నారా లోకేష్

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల పరిధిలోని కంఠం రాజు కొండూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా వచ్చిన ఆయనకు అర్చకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మేళతాళాలు నడుమ పుష్పగుచ్ఛాలను అందించి, ఘన స్వాగతం పలికారు. తదుపరి ఆలయం చుట్టూ ప్రదక్షిణ జరిపి, అమ్మవారికి సార సమర్పించి, అర్చకుల వేదమంత్రాలు నడుము ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని లోకేష్‌కు అందించారు. వేద పండితులు ఆశీర్వాదాలు అందజేశారు. అనంతరం నూతనంగా నిర్మాణం చేపడుతున్న దేవాలయాన్ని పరిశీలించి, పనులు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తుల సౌకర్యార్థం మెరుగైన రోడ్లు, పార్కింగ్ సౌకర్యం, పరిశుభ్రత, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేసి దేవాలయ పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పులివర్తి రాజారత్నం, కాకా బాబు, అంచే రవిచంద్, ప్రసంగి కొండలు, చిలువూరు శేషగిరి, ఆలయ కార్యనిర్వహణాధికారి సీహెచ్ చిన్న వెంకటరెడ్డి, ఆలయ ట్రస్టీ దేవాభక్తుని రంగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కోలాను పరామర్శించిన సీపీఐ నేతలు

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి పట్టణంలోని ఇందిరా నగర్‌లో గురువారం సీపీఐ సీనియర్ నాయకులు, మాజీ వార్డ్ కార్యదర్శి, కోలా సీతారామయ్య అనారోగ్య కారణ ంగా వారి స్వగృహమునందు విశ్రాంతి తీసుకుంటున్న సీతారామ య్యను సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీతారామయ్య ఆరోగ్యం జాగ్రత్తగా చూడాలని, వారి కుటుంబ సభ్యులకు తెలిపారు. పరామర్శించిన వారిలో సీపీఐ నియో జకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, ఇందిరా నగర్ శాఖ కార్యదర్శి ఉడత శ్రీనివాస రావు, కోలా వీరాంజనేయులు, నాగబాబు తదితరులు ఉన్నారు.

కరిష్మా మృతిపై విచారణ జరపాలి

విశాలాంధ్ర-దుగ్గిరాల : విజయవాడ అజిత్‌సింగ్ నగర్‌లోని మదర్సాలో అనుమా నాస్పదంగా మారిన ముస్లిం విద్యార్థిని కరిష్మా మృతిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి వెంటనే న్యాయం చేయాలని భారత ప్రజాస్వామ్య లౌకిక రాజ్యాంగా పరిరక్షణ సమితి నాయకులు షేక్ సుభాని విజ్ఞప్తి చేశారు. గురువారం దుగ్గిరాల ముర్తుజానగర్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరిష్మా తల్లిదండ్రులు కరిష్మా మృతి వెనుక ఏదో పెద్ద కారణం ఉందని అనుమానాలు వ్యక్తప రుస్తు న్నారని, కరిష్మా మరణానికి కారణం దాచేందుకు మదర్సా వారు ఫుడ్ పాయిజన్ అంటూ కేసును తప్పుదోవ పట్టించారంటు తల్లిదండ్రులు ఆరోపిస్తు న్నారన్నారు. కరిష్మా మృతిపై సమగ్ర దర్యాప్తు చేసి అను మానాలు నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నేతలు షేక్ జాను సాహెబ్, జాన్ షైదా పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-తెనాలి : స్థానిక యడ్లలింగయ్య కాలనీలో యానాది సామాజికవర్గంలోని నిరుపేదలకు ట్రైబల్స్ మినిస్ట్రీ అధ్యక్షులు అంజలి రావూరి గురువారం నిత్యావసరా లను పంపిణీచేశారు. అంజలి రావూరి మాట్లాడుతూ ఆయా గిరిజనుల బిడ్డలను పాఠశాలలో చేర్పవలసిందిగా గిరిజనులకు సూచించారు. బడులకు పంపకుండా పనులకు పంపించడం వలన పిల్లల జీవితాలు బ్రతికున్నంతకారం ప్రశ్నార్థకం అవుతాయని ఆమె చెప్పారు. యానాది సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు జీవితకాలం నిరాశ్రయులుగా బ్రతికేస్తున్నారనే ఆవేదనను వ్యక్తం చేశారు. పాఠశాలలో చేరిన 13 మంది గిరిజన బాలబాలికలకు ఆధార్ కార్డు మంజూరు కోసం యం ఈవో ద్వారా తగిన చర్యలను తీసుకున్నట్లుగా తెలిపారు. కార్యక్రమ ంలో మండల విద్యాశాఖాధికారి డాక్టర్ మేకల లక్ష్మీనారాయణ, ఇంటూరు విజయభాస్కర్, దోనేపూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా రంగా జయంతి

విశాలాంధ్ర, తెనాలి : స్థానిక నాజరుపేటలోని సెయింట్ జాన్స్ స్కూల్ వద్ద ఉన్న వంగవీటి మోహనరంగ విగ్రహం వద్ద వంగవీటి రాధా రంగా స్మారక కాపు యువజన సేవా సమితి వ్యవస్థాపకులు తన్నీరు శివశంకర్ ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా 77వ జయంతి వేడులు ఘనంగా జరిగాయి. ఆయన మాట్లాడుతూ జనంలో నుండి సామాన్యుడిగా వచ్చి జనం కోసమే ఎలుగెత్తి జనం కోసమే మరణించి అసామాన్యుడిగా నిలిచిన వంగవీటి మోహనరంగా నేటి యువతకు ఆదర్శనీయుడని అన్నారు. విజయవాడ మాజీ శాసనసభ్యుడు ప్రజా హృదయనేత వంగవీటి మోహనరంగ అని, ఆయన జీవిత విశేషాలను గురించి వివరించారు. మంఋఉదుగా రంగా విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలతో అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో దంతాల ప్రేమ్‌కుమార్, మిరియాల గంగాధర్, కన్నెగంటి సుబ్రహ్మణ్యం, పెటేటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

విద్యాసంస్థల బంద్ మంగళగిరి నియోజకవర్గంలో

విశాలాంధ్ర-మంగళగిరి : నీట్ పరీక్షల పేపర్ లీకేజీని నిరసిస్తూ దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో గురువారం తలపెట్టిన విద్యాసంస్థల బంద్ మంగళగిరి నియోజకవర్గంలో విజయవంత మైందని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కన్వీనర్, కో కన్వీనర్, వై.శివ గోపి, మత్తె అభిషేక్‌లు తెలిపారు. ముందుగా రాయల్ కన్వెన్షన్, ఆర్టీసీ డిపో రోడ్ వద్ద, విట్, ఎస్ఆర్ఎం, ఎన్ఆర్ఐ, ఎస్ఆర్‌కే కళాశాలల బస్సులను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. మంగళగిరి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి, స్కూల్స్, కాలేజీలను, బంద్‌లో పాల్గొని సహకరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ జాతీయస్థాయి పరీక్షలు నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, తీవ్రమైన అవకతవకలు వ్యత్యాసాలతో బాధ్యతా రాహిత్యంతో పరీక్షలు నిర్వహించారని, నీట్ స్కాంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆయా కార్యక్రమాలలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు హనోక్ బాబు, అజయ్, వై.మణికంఠ, ఏ.వంశీ, మనీ, ఎస్ఎఫ్ఐ నాయకులు, సమీర్ అలీ ఖాన్ వెంకట్, సాయి, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

పెదనందిపాడు : దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బంద్ పెదనంది పాడు మండలంలో విజయవంతమైంది. ఎస్ఎఫ్ఐ నాయకులు అభిరామ్, వంశీ, గోపి, అభి, భాగ్యరాజుల ఆధ్వర్యంలో విద్యాసంస్థలను మూయించారు.

-ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాశం వెంకటేష్

తెనాలి నియోజకవర్గంలో వామపక్ష విద్యార్థి సంఘాలు

తెనాలి : నీట్ పరీక్ష ఫలితాలపై సుప్రీంకోర్టు జడ్జితో సమగ్రమైన విచారణ చేపట్టి నీట్ పరీక్షను రద్దుచేసి ఎన్‌టీఏ సంస్థను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు పాశం వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బందులో భాగంగా ఈ రోజు తెనాలి నియోజకవర్గంలో వామపక్ష విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ మిగతా విద్యార్థి సంఘాలు కలుపుకొని బందును జయప్రదంగా నిర్వహించామన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన నీట్ పరీక్షా ఫలితాలలో 720కి 720 మార్కులు 6గురికి రావడం అందులో ఆ ఆరుగురు హర్యానాకు చెందిన వ్యక్తులు ఒకే సెంటర్ వారు కావడం అనుమానానికి దారితీసిందని తెలిపారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా జీవో నెం.77ను రద్దు చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలన్నారు. విద్యార్థి నాయకులపై అక్రమంగా పెట్టిన కేసులను కొట్టివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు శశికాంత్, వెంకటసాయి, గండు శివ, భూమేష్, పాశం వినయ్, గౌతమ్, వెంకట సాయి పాల్గొన్నారు.

- సంపూర్ణ మద్దతు తెలిపిన ప్రైవేటు విద్యాసంస్థలు

గుంటూరు : నీట్ పరీక్ష పేపర్ లీకేజ్‌ను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థి సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపు గుంటూరు జిల్లాలో విజయవంతమైంది. బంద్‌కు జిల్లాలోని ప్రైవేటు విద్యాసంస్థల యూనియన్ ముందుగానే పాఠశాలలకు సెలవు ప్రకటించి తమ సంపూర్ణ మద్దతు తెలియజేశాయి. తరగతులు బహిష్కరించిన విద్యార్థిలోకం ర్యాలీలు, నిరసనలు తెలియజేశారు. గుంటూరులోని హిందూ కళాశాల, ప్రభుత్వ మహిళా కళాశాల, ఏసీ కళాశాలల వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ సమీర్, ఎం.కిరణ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షులు తిరుమలరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ బి.సుచరిత, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తెనాలి పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్ పాల్గొన్నారు.గుంటూరులో జరిగిన కార్యక్రమాలలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అమర్నాథ్, అజయ్, గణేష్, కిరణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు యశ్వంత్ ఆరిఫా, భగత్ సింగ్, నగర్ నాయకులు షంషీర్, ఆరిఫ్, రోహిత్, హర్ష, ఎన్ఎస్‌యూఐ నాయకులు సుమన్, కోటేష్ బాబు, మదన్, పీడీఎస్‌యూ నాయకులు ప్రసన్న, పాల్గొన్నారు.

ఏఎన్‌యూలో: ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరి

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో

గిన కార్యక్రమంలో యూనివర్సిటీ ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు నాస రయ్య, ఉపాధ్యక్షుడు బాలా నాయక్ మాట్లాడుతూ యూనివర్సిటీలో పీజీ చదివే విద్యార్థులు నీట్‌కు ప్రిపేర్ అవడం జరుగుతుందని, పేపర్ లీకేజ్ అనేది జరగడం ద్వారా ఎంతో మంది విద్యార్థులు నష్టపోవడం జరుగుతుందన్నారు. వన్ నేషన్-వన్ ఎగ్జామ్ ముసుగులో మొత్తం పరీక్ష వ్యవస్థ కుప్పకూలిందన్నారు. రాజ్యాంగంలో ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి తీసుకొని రాష్ట్రాల హక్కులను బలహీనపరిచి ఫెడరల్ వ్యవస్థను దెబ్బతీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఎన్‌టీఏ వ్యవస్థను రద్దు చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని, ఇటీవల నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని, పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని, ప్రవేశ పరీక్షలతో భర్తీ చేసే ప్రయత్నాలను ఉపసంహరించు కోవాలని, ముంబై ఐఐటీ నుంచి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు విద్యార్థి సంఘ నేతలపై అక్రమ కేసులు, నిర్బంధాలు యూనివర్సిటీలో ప్రజాస్వామ్యాన్ని అణిచివేత చర్యలు ఆపాలని, పాఠశాలల మూసివేతను ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కమిటీ నమిత, రాష్ట్రీయ జయశక్తి యూనియన్ కార్యదర్శి చిలక వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

విప్లవయోధుడు అల్లూరి

■ జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్

విశాలాంధ్ర-గుంటూరు : బ్రిటిష్ వారి అకృత్యాలకు వ్యతిరేకంగా, ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన విప్లవయోధుడు అల్లూరి సీతారామరాజు అని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి కొనియాడారు. అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని పుర స్కరించుకొని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణ్ రావు, గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ నసీర్, గళ్ళ మాధవి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ సజీల స్థానిక నాజ్‌సెంటర్ వద్ద గల అల్లూరి సీతా రామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గిరిజనుల హక్కుల కోసం, భారత స్వాతం త్ర్యం కోసం అనేక పోరాటాలు చేశార న్నారు. ఆయన సహాయ నిరాకరణ ఉద్య మంలో పాల్గొన్నారన్నారు. గిరిజనుల హక్కుల కోసం చేసిన త్యాగాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీఖర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారిణి శిరీష, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మి, గుంటూరు తూర్పు మండల తహశీల్దార్ పాల్గొన్నారు.

జడ్పీ కార్యాలయంలో: ధైర్య సాహసాలకు ప్రతీక అయిన అల్లూరి సీతారామరాజు అందరికీ ఆదర్శనీయుడని, ఆయన చేసిన త్యాగం ఎన్నటికీ మరువలేమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా అన్నారు. కార్యక్రమంలో క్రిస్టినా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కార్యాలయ పరిపాలనా అధికారులు, జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

అల్లూరికి పెమ్మసాని ఘన నివాళులు

గుంటూరు కార్పొరేషన్: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయం తిని పురస్కరించుకొని ఆయన చిత్రపటా నికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీలో గురువారం నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చంద్ర బాబుతో పాటు గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కూడా అల్లూరికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెమ్మసానితో పాటు కేంద్ర మంత్రులైన కింజారపు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ పాల్గొన్నారు.

తెనాలి : అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాల యంలో గురువారం జరిగాయి. సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్ మాట్లాడుతూ తన పరిమిత వనరులతో బ్రిటీష్ సామ్రాజ్యా న్నని ఎదుర్కొని ఎదురొడ్డి పోరాడి మన్యం ప్రజలలో చైతన్యం తెచ్చిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియా డారు. ఆయన జీవిత విశేషాలను గురించి వివరించారు. అల్లూరి సీతా రామ రాజు చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు.

పెదనందిపాడు : స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన

కేంద్రంలో కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయం తిని గురువారం ఘనంగా నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించి ఆయన చేసిన పోరాటా లను కొని యాడారు. కార్యక్రమంలో కొత్త వెంకట శివరావు, మద్దన వెంకటేశ్వర్లు, చుక్కా యానాదులు, పి.భువనేశ్వరి, మరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సఫాయి కార్మికులకు మేలైన ప్రయోజనాలు

- కార్మికుల సమస్యల పరిష్కారంలో కమిషనర్ చొరవ అభినందనీయం

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా గుంటూరు నగరపాలక సంస్థలో సఫాయి కార్మికులకు మేలైన ప్రయోజనాలు కల్పుతున్నాయని, కార్మికుల సమస్యలు పరిష్కారంలో నగర కమిషనర్ చొరవ అభినందనీయమని జాతీయ సఫాయి కర్మచారి కమీషన్ సభ్యులు డాక్టర్ పీపీ వావ అన్నారు. గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సఫాయి కర్మచారి కార్మికుల సంక్షేమ కార్యక్రమాలు, ప్రాహిబిషన్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ యూజ్ సీవెంజర్స్ రీహాబిలిటేషన్ యాక్ట్ 2013పై జాతీయ సఫాయి కర్మచారి కమీషన్ సభ్యులు డాక్టర్ వావ నగరపాలక సంస్థ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, సఫాయి కర్మచారి సంఘాల ప్రతినిధులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా ప్రజారోగ్య కార్మికులకు ఇన్సూరెన్స్ పాలసీల ప్రీమియం గుంటూరు నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుంచే చెల్లించడం, ఔట్‌సోర్సింగ్ కార్మికులు ప్రమాదవశాత్తు మరణించినా లేదా 60 ఏళ్లు నిండినా వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులను నియమించడం ద్వారా నగర కమిషనర్ కీర్తి చేకూరి కార్మికులకు అండగా ఉంటున్నారని తెలిపారు. నగరంలోని సఫాయి కార్మికులు, ఆయా సంఘాల ప్రతినిధుల నుంచి వివిధ సమస్యలపై పలు అర్జీలు అందాయని, జీఎంసీ పరిధిలో వాటిని వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయాల్సిన వాటికి సంబంధించి ప్రతిపాదనలు తనకు కూడా పంపితే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని తెలిపారు. నగర కమిషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహించే సఫాయి కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. తొలుత ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కోట మాల్యాద్రి, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ శానిటేషన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సోమి శంకరరావు, ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈ.మధుబాబు, సఫాయి కార్మికుల సమస్యలపై జాతీయ సఫాయి కర్మచారి కమీషన్ సభ్యులు డాక్టర్ పీపీ వావ దృష్టికి తెచ్చి, వినతిపత్రాలు అందించారు. సమావేశంలో జీఎంసీ అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మి, డిప్యూటీ కమిషనర్లు టి.వెంకట కృష్ణయ్య, సీహెచ్ శ్రీనివాస్, వెంకటలక్ష్మి, ఎస్ఈ శ్యాం సుందర్, సీఎంఓహెచ్ డాక్టర్ ఆషా, ఎంహెచ్ఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి నమూనాల సేకరణపై అవగాహన

విశాలాంధ్ర-ఫిరంగిపురం: రైతులు పంటలు పండించే సాగు భూముల్లో మట్టి నమూనాల సేకరణపై రైతులకు అవగాహన అవసరమని మండల వ్యవసాయాధికారి జె.వాసంతి అన్నారు. మండలంలో 15 ఆర్బీకే కేంద్రాల పరిధిలో రైతులు పొలాల్లో 895నమూనాల మట్టి సేకరణ కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. మండలంలో నుదురుపాడు రైతులతో వ్యవసాయాధికారి వాసంతి మాట్లాడుతూ ఎకరా పొలంలో ఐదు నుంచి 6చోట్ల వి ఆకారంలో 15 సెం.మీటర్లు వద్ద గుంతను తీసి ఆ మట్టిని తొలగించి అంచుల వెంబడి తీసిన మట్టిని ప్రతి గుంట నుంచి సేకరించి నాలుగు భాగములుగా చేసి ఎదురెదురు భాగాలను తీసి వేస్తూ అరకిలో అయ్యే వరకు చేయాలని రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతు పేరు, ఆధార నెంబరు, సర్వే నంబరు గతంలో ఏ పంటలు వేశారు ప్రస్తుతం ఖరీఫ్‌లో వేయ బేయే పంటలు వివరాలను నమోదు చేసి గుంటూరు భూసార పరీక్షా కేంద్రానికి పంపించడం జరుగుతుందని తెలియ జేశారు. భూ సార పరీక్షలు ఆధారంగా రైతులు ఎరువులను పంటలకు వాడాలన్నారు.వ్యవసాయ విస్తరణ అధికారి షేక్. సుభానీ, వ్యవసాయ సహాయకులు మల్లికా, హకీమ్, సాంబశివరావు, రైతులు మండవ నర్సింహారావు, వెంకటేశ్వర్లు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

సఫాయి కర్మచారుల జీవనస్థితిగతులను మెరుగు పరచాలి

- కమిషన్ సభ్యులు డాక్టర్ పీపీ వావా

విశాలాంధ్ర-గుంటూరు : జిల్లాలో సఫాయి కర్మచారుల జీవనస్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, వారి సామాజిక, ఆర్థిక పునరావాస కార్యక్రమాలను సక్రమంగా అమలు చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని జాతీయ సఫాయి కర్మచారి కమీషన్ సభ్యులు డాక్టర్ పీపీ వావా తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో జాతీయ సఫాయి కర్మచారి కమీషన్ సభ్యులు డాక్టర్ పీపీ వావా జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీతో కలసి సఫాయి కర్మచారీలకు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై గురువారం జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోను, వైద్యారోగ్య, రైల్వే, బస్టాండ్‌లలోని ప్రజారోగ్య విభాగాలలో పనిచేస్తున్న సఫాయి కర్మచారులు, వారికి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధుసూదనరావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పీపీ వావా మాట్లాడుతూ సఫాయి కర్మచారుల ప్రయోజనాలు కాపాడుతూ వారికి మెరుగైన అవకాశాలు కల్పించాలని, పని ప్రదేశాలలో సురక్షితమైన వాతావరణం కల్పించాలన్నారు. పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు సఫాయి కర్మచారులు మరణిస్తే రూ.10 లక్షలు ఉన్న పరిహారంను సుప్రీం కోర్టు రూ.30 లక్షలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసిందని, వీటితో పాటు కుటుంబసభ్యులకు ప్రయోజనాలు కల్పించిందన్నారు. కలెక్టర్ నాగలక్ష్మీ మాట్లాడుతూ జాతీయ సఫాయి కర్మచారి కమీషన్ సభ్యులు డాక్టర్ పీపీ వావా సూచనలకు అనుగుణంగా సఫాయి కర్మచారుల జీవన ప్రమాణాలు, ఆర్థిక స్థితిగతులు మెరుగుపర్చేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సంబంధిత శాఖల జిల్లా అధికారులు పకడ్బందీ ప్రణాళికతో అమలు చేసి పూర్తి స్థాయిలో నివేదికలు అందించాలని అన్నారు. సమావే శంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ఎ.గాయత్రి రాణి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మీ, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ప్రేమకుమారి, జిల్లా పంచాయితీ అధికారి శ్రీదేవి, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కె.విజయలక్ష్మీ, ఏపీవీపీ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.వెంకటేశ్వర్లు, నగరపాలక సంస్థ ఎస్ఈ ఎం.శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పెదనందిపాడు : స్థానిక కూనిశెట్టి సుబ్బారావు సుశీలాదేవి చారిటబుల్ ట్రస్ట్ వారు తిరుపతి పద్మావతి యూనివర్సిటీలో మూడవ సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న పేద విద్యార్థిని వేముల జ్యోతి మహాలక్ష్మికి రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని గురువారం ప్రముఖ పారిశ్రామికవేత్త దాసరి శేషగిరిరావు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో దాసరి వాసుదేవరావు, రాఘవరావులు పాల్గొన్నారు.

ఆస్పైర్ బయోనెస్ట్‌తో ఎస్ఆర్ఎం వర్సిటీ ఎంవోయూ

విశాలాంధ్ర-మంగళగిరి: భారత్‌లో బెస్ట్ ఇంక్యుబేషన్ సెంటర్‌గా గుర్తింపు పొందిన ఆస్పైర్ బయోనెస్ట్ (హైదరాబాద్)తో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. దేశీయ విపణిలో అందుబాటులో ఉండే వివిధ రకాల ఉత్పత్తుల రూపకల్పన, అందుకు అవసరమైన పరిశోధన, అభివృద్ధి ఇతరత్రా ప్రయోజనకర వర్క్ షాప్ నిర్వహణ కోసం రెండు సంస్థల నడమ ఎంవోయూ జరిగింది. రెండు రోజుల కిందట హైదరాబాద్ వెళ్లిన యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమకుమార్, బయోలాజికల్ సైన్స్ ప్రొఫెసర్లు ఆచార్య జయశీలన్, డాక్టర్ చెరుకూరి పిచ్చయ్యలు బయోనెస్ట్ డైరెక్టర్ ఆచార్య రాజగోపాల్ను కలిసి ఎంవోయూకు అవసరమైన నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం ఎంవోయూ పత్రాలపై డాక్టర్ ప్రేమ్ కుమార్, ఆచార్య రాజ్ గోపాల్ సంతకాలు చేశారు. ఆస్పైర్ బయోనెస్ట్ తో జరిగిన ఎంవోయూ వల్ల ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ ఎమ్మెస్సీ విద్యార్థుల సైంటిఫిక్ నాలెడ్జి పెరగడమే కాకుండా క్షేత్ర స్థాయి పరిశోధనలు మెరుగవుతాయని డాక్టర్ జయశీలన్, డాక్టర్ పిచ్చయ్యలు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బయోనెస్ట్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అనిల్ కొండ్రెడ్డి కూడా పాల్గొన్నారు.

రావెల భూములకు రెక్కలు

విశాలాంధ్ర-తాడికొండ : అమరావతి రాజధాని పుణ్యమా అంటూ రావెల గ్రామ భూములకు రెక్కలు వచ్చాయి. మే 4న ఎన్నికల ఫలితాల అనంతరం తుళ్లూరు, తాడికొండ గ్రామాల భూముల ధరలు రూ.కోట్లకు చేరాయి. తాడికొండ అడ్డరోడ్డు నుంచి తుళ్లూరు మండలం నెక్కల్లు బొమ్మల రోడ్డు వరకు ప్రధాన రహదారుల వెంట ఉన్న భూముల ధరలు రూ.5 నుంచి రూ.6 కోట్ల వరకు చేరాయి. తాడికొండ నుంచి కంతేరు ఐజేఎం వరకు ప్రధాన రహదారుల వెంట ఉన్న భూముల ధరలు రూ.5 కోట్లకు చేరాయి. భూముల ధరలు అనూహ్యంగా పెరగడంతో సగటు మానవుడు సెంటు భూమి కొనే పరిస్థితి లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో తాడికొండ మండలంలోని రావెల, బేజాతపురం, పాములపాడు, గరికపాడు, పొన్నెకల్లు, దామరపల్లి, ఫణిదం గ్రామాల పరిధిలో ఉన్న భూముల ధరలు రూ.2 నుంచి నుంచి రూ.3 కోట్లు ఉండటంతో ఎక్కువమంది ఈ గ్రామాలలో ఉన్న భూములను కొనుగోలు చేస్తున్నారు. కోటి రూపాయలు విలువ చేయని రావెల ప్రధాన రహదారి వెంట ఉన్న భూముల ధర నేడు రూ.2.5 కోట్లకు చేరింది.

పట్టాదార్ పాస్‌బుక్ పోయినది

గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం కొప్పర్రు గ్రామం డోర్ నెం.4-21 కాపురస్తురాలు నక్క రాఘవమ్మ వెంకటేశ్వర్లు (లేటు) (సెల్:6301355358) నా భర్తపేరు మీద ఉన్న పొలం ఒరిజినల్ పట్టాదార్ పాస్ బుక్ నెం:130213 కొప్పర్రు నుండి పెదనందిపాడు తహసిల్దార్ కార్యాలయానికి 24-06-2024న ఆటోలో వస్తుండగా పోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాకు తెలియజేయగలరు.

దస్తావేజు పోయినది

గుంటూరు సిటీ, ఎన్‌జీఓ కాలనీ, 5వ లైను, ప్లాటు నెం.171రు కాపురస్తులు షేక్ షంషుద్దీన్ గారి భార్య షేక్ లావణ్య (సెల్: 9160266014) అను నేను నా పేరిటకు చేబ్రోలు సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టరు కాబడిన దఖలు దస్తావేజు నెం.2009/2016రు ఒరిజినల్‌ను ఒక కవరులో పెట్టుకుని ది.28-06-2024న నా ఇంటి వద్ద నుండి ఎన్‌జీఓ కాలనీ సెంటర్‌కు జిరాక్సు నిమిత్తం టూవీలర్‌పై వెళ్లుచుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

విద్యాసంస్థలు బంద్ విజయవంతం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : అసమర్థ ఎన్‌టీఏను రద్దు చేయాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని, నీట్ పరీక్షలలో జరిగిన అవకతవకలను నిగ్గుతేల్చాలని కోరుతూ చిలక లూరిపేట ఏఐఎస్ఎఫ్ కమిటి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో బంద్‌ను సంపూర్ణంగా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరి పేట నియోజకవర్గ ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి ఎం.నాగేశ్వర రావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాతపట్నం గోపిచంద్, గుడిపల్లి జగదీష్, తెల్లబాటి సాహిత్ కుమార్, అన్నం శ్రీనివాసరావు, నాయుడు సాయి శ్రీనాథ్, వి.ప్రశాంత్, చిలకలూరిపేట ఏఐఎస్ఎఫ్ ఇన్‌చార్జ్ బొంతా భగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వినుకొండ : దేశవ్యాప్తంగా నీట్ పరీక్షను రద్దు చేయాలని, దేశవ్యాప్తంగా జరుగుతున్న విద్యా సంస్థలు బంద్‌లో భాగంగా గురువారం వినుకొండ నియోజక వర్గం లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ నాయ కులు పెద్దేటి అభిషేక్ మాట్లాడుతూ నీట్ పరీక్షను ఒక్కొక్క విద్యార్థి నుండి లక్షల రూపాయలు వసూళ్లు చేసి పేపర్ లీకేజీ చేసామని బహిరంగంగా చెబుతున్న కేంద్ర ప్రభుత్వం వారి పైన చర్యలు తీసుకో కుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలు నీట్ పరీక్షలు రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానాలు ప్రవేశపెట్టారు. కానీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీట్ పరీక్ష పైన ఏ మాత్రం కూడా మాట్లా డటం లేదు. తక్షణమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నీట్ పరీక్షలు రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలి అని ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బెజవాడ మహేష్, శ్రీరామ్, భాస్కర్, అనిల్, సుభాని, పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి

- మంత్రులను కోరిన ఎమ్మెల్యే అరవిందబాబు

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నానని, ఆ ప్రయాణంలో తోడుగా నిలవాలని రాష్ట్ర మంత్రులకు నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు విజ్ఞప్తి చేశారు. సచివాలయంలో గనులు, జియాలజీ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, హోం మంత్రి వంగలపూడి అనిత, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడిని వారి చాంబర్లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ కలిశారు. తప్పుడు కేసులు పెట్టి గతంలో టీడీపీ నేతల్ని, కార్యకర్తల్ని వైసీపీ మూకలు వేధించాయని వారి కేసుల విషయంలో ఉదారంగా వ్యవహరించాలని కోరారు. అదే సమయంలో తప్పుడు కేసులతో వేధించిన అధికారులపై, ఇప్పటికీ వైసిపి నేతలకు వంత పాడుతున్న పోలీసులపై కూడా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం మొదలైన నేపథ్యంలో వ్యాధుల నివారణ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ మంత్రిని విన్నవించారు. మరోవైపు నియోజకవర్గంలో సాగునీటి వ్యవస్థ దుస్థితిని మంత్రి నిమ్మల రామానాయుడుకు వివరించారు. ఇకనైనా మెరుగైన పాలసీ ద్వారా ప్రజల ప్రాణాలు కాపడేలా చూడాలని కొల్లు రవీంద్రను విన్నవించారు. నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్కరికీ న్యాయం చేసేందుకు అండగా నిలవాలని ఎమ్మెల్యే మంత్రులను విన్నవించారు.

ప్రజాస్వామ్యానికి పనికిరాని వ్యక్తి జగన్ రెడ్డి: ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఇటీవలి ఎన్నికల పోలింగ్‌లో ఈవీఎం ధ్వంసం చేసి, అడ్డొచ్చిన వారి నెత్తి పగలగొట్టిన నేరానికి జైలుకు వెళ్లి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లిని వెనకేసుకొస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో స్పందించారు పల్నాడు జిల్లా తెలుగుదేశం సీనియర్ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు. ఓడిపోయిన తర్వాత మొదటిసారి బయటకు వస్తునే జైలుతో తన యాత్రలు ప్రారంభించడం, అది కూడా డాన్ పరామర్శతో తన ఓదార్పులకు శ్రీకారం చుట్టడం బట్టే అతడి విపరీత మనస్తత్వాన్ని మరోసారి ప్రజల ముందు జగన్ బయటపెట్టుకున్నాడని ఎద్దేవాచేశారు. ఎన్నికల క్రతువులో అత్యంత కీలకమైన ఈవీఎంను పగలగొట్టింది కాక, అదేదో ఘనకార్యంలా మాట్లాడడం చూస్తుంటే జగన్ అసలు ప్రజాస్వామ్యానికి ఏమాత్రం పనికిరాని వ్యక్తిలా కనిపిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. అయితే వారు ఎన్ని చేసినా అయిదేళ్లుగా చేసిన పాపాలకు వైసీపీ నాయకులు, వారికి తోడుగా నిలిచిన దారి తప్పిన అధికారులు ఎవరూ తప్పించుకోలేరని హెచ్చరించారు.

మహనీయులకు ఘన నివాళులు

విశాలాంధ్ర- వినుకొండ : మన్యం వీరుడు, భారతదేశ స్వాతంత్రం కోసం అలనాటి బ్రిటీష్ వారిని గడగడలా డించి వారిని భారతదేశ నుండి తరిమి కొట్టిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య పేద ప్రజల నాయ కుడు కార్మిక పక్షపాతి వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలు టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముగ్గురు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ ముగ్గురు స్ఫూర్తితో మనమ ంతా ముందుకు సాగాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు, మాజీ మంత్రి కొణిజేటి రోశయ్య, పేద ప్రజల పక్షపాతి కార్మిక నాయకుడు వంగవీటి మోహన రంగా పేదల కోసం సమాజం కోసం చేసిన కృషి మరువలేనిది. స్ఫూర్తితో ముందుకు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అయూబ్‌ఖాన్, షమీం ఖాన్, మక్కెన రామాంజనేయులు, ముత్తినేని ఏడు కొండలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని, అల్లూరి, కొనిజేటి, వంగవీటి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

రోశయ్య 91వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర- వినుకొండ : దేశ రాష్ట్ర అభివృద్ధి సేవలలో రోశయ్య పాత్ర ఎనలేనిదని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తో పాటు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు కొనియాడారు. కొంజేటి రోశయ్య 91వ జయంతి వేడుకలు ఆర్యవైశ్య పల్నాడు జిల్లా అధ్యక్షులు గుడివాడ చిన గురునాథం, ఆధ్వర్యంలో, వినుకొండ నరసరావుపేట రోడ్డులో ఉన్న రోశయ్య విగ్రహానికి బీజేపీ, జనసేన, టీడీపీ కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో రెడ్డి వెంకట రత్నం, మోటుమర్రి నరసింహరావు, పువ్వాడ కృష్ణ, గట్టుపల్లి శ్రీనివాస రావు, బీజేపీ నాయకులు మేడం రమేష్, యార్లగడ్డ లెనిన్, పాల్గొన్నారు.

పదవీ విరమణ సన్మానం

విశాలాంధ్ర-దుర్గి: దుర్గి మండలం లో మండల విద్యాశాఖ అధికారి 1 పనిచేస్తున్న వేముల నాగయ్య జూన్ 30న ఉద్యోగ విరమణ సందర్భంగా గురువారం మండల విద్యా వనరుల కేంద్రం దుర్గి నందు దుర్గి యం. ఆర్.సి సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు చే ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ సభకు మండల విద్యాశాఖ అధికారి 2 బెంజిమెన్ అధ్యక్షతన జరిగిన ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో దుర్గి మండలం ఎస్టీయూ శాఖ సభ్యులు హాజరై ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆయన సేవలను కొనియాడారు. వివిధ ఉన్నతపాఠశాలల, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, యంఆర్‌సీ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని హుస్సేన్ నగరం గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయిన నూతలపాటి వెంకటేష్‌కి ఎన్నికల ప్రచారంలో భాష్యం లావణ్య ఇచ్చిన హామీ మేరకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు అర్తిమల్ల రమేష్ చేతుల మీదుగా వెంకటేష్‌కి గురువారం అందించారు. ఈ సందర్భంగా అర్తిమళ్ళ రమేష్ మాట్లాడుతూ విద్యార్థి వెంకటేష్‌కి చదువు నిమిత్తం ఈ ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. అంతేకాక ఇలాంటి కార్యక్రమాలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హుస్సేనగరం పార్టీ నాయకులు నెల్లూరు మల్లికార్జునరావు, యాగంటి హరిబాబు, పంచాక్షరి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి గొప్ప విప్లవకారుడు : కలెక్టర్ శ్రీకేష్

విశాలాంధ్ర-నరసరావుపేట: అల్లూరి సీతారామరాజు ఒక విప్లవకారుడు ఆదర్శ ప్రాయుడని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాత్కర్ అన్నారు. బుధవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాలులో అల్లూరు సీతారామ జయంతి వేడుకలు బుదవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామ రాజు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుంచి పుట్టి బ్రిటిష్ వారిని ఎదిరించిన నైజం అల్లూరి సీతా రామ రాజుదని కొనియాడారు. బ్రిటిష్ సైన్యాన్ని ఎదురొడ్డి అప్పటి సమస్యలు పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. మహనీయుల జీవితాలు వారి జయంతి రోజున గుర్తించి జరుపుకోవడం ద్వారా వారు చేసిన త్యాగాలను ఆదర్శాలను మరొకసారి గుర్తుంచుకొని ఆచరించే విధంగా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన శివాజీ మహారాజ్ చరిత్ర గురించి వివరించారు. విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో వారి వారి సమస్యలను అధిగమించి అభివృద్ధి పదంలో ఉండే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, డిటిడబ్ల్యుఓ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ : స్వాతంత్ర సమరయోధులు, మన్యం విప్లవ

వీరుడు అల్లూరి సీతా రామరాజు 127వ జయంతి వేడుకలు ప్రభుత్వ ఆదేశాల మేరకు వినుకొండ పట్టణం లోని మునిసిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ టి. కృష్ణవేణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. వేడుక లకు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరై అల్లూరి సీతారామ రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వినుకొండ నియోజకవర్గం బీజేపీ ఇన్‌ఛార్జ్ యార్లగడ్డ లెనిన్‌కుమార్, జిల్లా బీజేపీ నాయకులు మేడం రమేష్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి, మున్సిపల్ కమిషనర్ టి కృష్ణవేణి, మున్సి పల్ మేనేజర్ శ్రీనివాసరావు ఇతర కౌన్సిలర్లు సంఘ సేవకులు పివి సురేష్‌బాబు, పాల్గొని అల్లూరికి నివాళులర్పించారు.

నూజెండ్ల : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలను మండల పరిషత్ కార్యాల యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా డీఎల్‌డీఓ వెంకటరెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.వీరభద్రాచారి పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందితో కలిసి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీఎల్‌డీఓ మాట్లా డుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఆంధ్రుల అభిమన్యుడని, ఆయన ఆంధ్రుడైనం దుకు మనం ఎంతో గర్వపడాలని తెలిపారు. సామాజిక పరిపాలన వ్యవస్థల పై పోరాడినట్లు తెలిపారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎందరో పోరాట యోధులలో అగ్రగన్యుడు అల్లూరి సీతారామరాజు అని తెలిపారు.

రోడ్ల ఆక్రమణలపై దృష్టి పెట్టని అధికారులు

విశాలాంధ్ర-వినుకొండ : రాష్ట్రంలో అతిపెద్ద మున్సిపాలిటీ పట్టణంగా రూపుదిద్దుకున్న వినుకొండ పట్టణం లోని అంతర్గత రోడ్లన్నీ దశాబ్దాల కాలంగా ఆక్రమణలతో మూసుకుపోయి, వాహనదారులు, ప్రజలు ఆయా విధుల్లోకి వచ్చిపోయేందుకు పలు ఇబ్బందుల పాలవుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బంది ప్రధాన సెంటర్ల పైనే దృష్టి పెడుతున్నారు తప్ప ఆయా ప్రాంతాల అంతర్గత రోడ్ల ఆక్రమణాలపై దృష్టి పెట్టడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. కాగా ఆయావీధుల్లో డ్రైనేజీలపై అక్రమ నిర్మాణాలు బంకులు, చిరు హోటల్స్, వాటర్ ప్లాంట్లు, 10 ఇళ్లకు ఒక ఇంటి ముందు అట్లపొయ్యి దుకాణాలతో మూసుకుపోతు న్నాయి. ఇబ్బంది పడుతున్న ద్విచక్ర వాహనదారులు ఏంటని ప్రశ్నిస్తే అట్లపొయ్యి బొమ్మలు, అట్లకాడ చూపిస్తున్నారు. దీంతో వాహనం దారులు కిక్కురు మనకుండా వెళ్లిపోతున్నారు.

అలాగే ఆయా ప్రాంతాల గృహాలలో ఏమన్నా ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు ఆసుపత్రులకు వెళ్లే క్రమంలో వాహనాలు, అంబులెన్స్ వాహనాలు, ఫైర్ సర్వీస్‌లు రాకపోకలకు ఆలస్యం జరుగు తోంది. దశాబ్దాల కాలంగా ఇలా అంతర్గత రోడ్లన్నీ ఆక్రమణలతో మూసుకుపోతున్నప్ప టికీ, మున్సిపల్ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇక ఆయా గృహాల వారు తమ తమ వాహనాలను ఇరుకు రోడ్ల ఇరువైపులా పార్కింగ్ చేయటంతో రాత్రు లందు ఆయా వీధుల్లోకి కార్లు వెళ్లాలంటే గగనమైపోతుంది. తక్షణం మున్సిపల్ అధికారులు, పోలీసుల సహకారంతో అంతర్గత రోడ్ల అక్రమ ఆక్రమాణాలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టి నిబంధనలకు అనుగుణంగా అంతర్గత రోడ్లు విస్తీర్ణపర చాలని ప్రజలు కోరుతున్నారు. కాగా ఈ అంతర్గత రోడ్లు ఆక్రమాణాలపై విశాలాంధ్ర మున్సిపల్ కమిషనర్ టి. కృష్ణవేణిని వివరణ కోరగా. అంతర్గత రోడ్లు ఆక్రమణల పాలవుతున్నాయని ప్రజల ఇబ్బందులు తెలుస్తున్నదని, త్వరలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మా తమ సిబ్బంది ద్వారా ఆయా అంతర్గత రోడ్లలో ఆక్రమణలు తొలగింపజేసి, ఆయా వీధుల్లో పచ్చటి మొక్కలు నాటి పర్యావరణం కాపాడే విధంగా ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది లేని విధంగా చర్యలు తీసుకుంటామని విశాలాంధ్రకు వివరించారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ని స్థానిక క్యాంప్ ఆఫీస్‌లో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య మిత్ర కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర నాయకులు కలిసి ముందుగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఆ తరువాత ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తప్ప కుండా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌తో మాట్లాడి మీ పని అయ్యే టట్లుగా నా వంతుగా ప్రయత్నం చేస్తున్న హామీ ఇవ్వడం జరిగింది. మేము 17 సంవత్సరాల నుంచి ఆరోగ్యశ్రీ పథకంలో ఆరోగ్య మిత్రాలుగా పనిచేస్తున్నామని మాకు ఎటు వంటి సంక్షేమ పథకాలు రావడం లేదని ఎన్డీఏ కూటమి మేని ఫెస్టోలో పెట్టిన విధంగా మాకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని అదేవిధంగా హెచ్ ఆర్ పాలసీ అమలయ్యే విధంగా ముఖ్య మంత్రి చొరవ తీసుకొని మా సీనియార్టీని బట్టి మాకు రాబోయే పీఆర్‌సీలో ప్రాధాన్యత ఇచ్చి సమాన పనికి సమానంగా ఇచ్చే విధంగా మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లా లని వినుకొండ ఎమ్మెల్యేకి రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి విజ్ఞప్తి చేయడం జరిగింది. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే విధంగా సహకరిస్తానని మాట ఇవ్వడం జరిగింది. రాష్ట్ర అధ్య క్షులు మాచర్ల బుజ్జి, రాష్ట్ర కార్యదర్శి కాకాని అప్పారావు, పల్నాడు జిల్లా సెక్రెటరీ సింగంశెట్టి వెంకటేశ్వర్లు, వినుకొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ల్యాబ్ టెక్నీషన్ టి నీళ్ల బాబు, ఆరోగ్య శ్రీ డేటా ఎంట్రీ ఆపరేటర్ సాగర బాబు, తదితరులు కలవడం జరిగింది.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

విశాలాంధ్ర-నూజెండ్ల: గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని డీఎల్‌డీవో వెంకటరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్, వెల్‌ఫేర్స్‌కు ఈవోపీఆర్డి రవికుమార్ క్లీన్-గ్రీన్ కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమునకు డీఎల్‌డీవో వెంకటరెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.వీరభద్రాచారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో డీఎల్‌డీవో మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు, వైరల్ జ్వరాలు డెంగ్యూ టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు ప్రజల దరిచేరకుండా ఉండాలంటే గ్రామాలలో మురుగునీటి ఆవాసాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అదేవిధంగా దోమల నివారణకు పాగింగ్ లాంటి చర్యలు తీసుకొని త్రాగునీటి బోర్లు, బావులు, మురుగు కాలువల వద్ద బ్లీచింగ్ క్రమం తప్పకుండా చల్లించాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. వీరభద్రాచారి మాట్లాడుతూ గ్రామాలలో మంచినీరును టెస్టింగ్ చేయించాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లీన్ చేయించాలని తెలిపారు. గ్రామాలలో ఆరోగ్య సిబ్బందితో కలిసి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రతను పాటించాలని, వ్యాధులపై అవగాహన కల్పించాలని తెలిపారు.

స్కానింగ్ సెంటర్‌లలో ఐఈసీ బోర్డులను ప్రదర్శించాలి

విశాలాంధ్ర-గుంటూరు : స్థానిక ఆర్డీఓ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఆర్డీఓ పి.శ్రీకర్ అధ్యక్షతన స్కానింగ్ సెంటర్‌లపై, సబ్ డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ మీటింగ్ గురువారం జరిగింది. ఆర్డీఓ మాట్లాడుతూ ప్రతి రెండు నెలలకు మీటింగ్ తప్పనిసరిగా పెట్టాలని, గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం అతిక్రమించిన వారిని డొకాయ్ ఆపరేషన్స్ ద్వారా గుర్తించాలని తెలియజేసి, కమిటీ సభ్యుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఐఈసీ బోర్డులను స్కానింగ్ సెంటర్‌లో ప్రదర్శించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేవీ సుబ్బరాజు, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి, జిజిహెచ్ నుంచి డాక్టర్ సునీత, డాక్టర్ రవీంద్ర నాయక్, డాక్టర్ రంజిత, ఎన్జీవోస్ నుంచి సలోమన్ పాల్, , వాణి తదితరులు పాల్గొన్నారు.

వేద విద్యార్థినికి అభినందనలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి: ఇంటర్ వృత్తివిద్యా కోర్సులలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం పొందిన వేద కళాశాల విద్యార్థిని జి మహేశ్వరిని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు అభినందించారు. గురువారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన విద్యార్థిని శాలువా జ్ఞాపికతో సత్కరించారు. రాష్ట్రస్థాయిలో సత్తెనపల్లి విద్యార్థికి మంచి మార్కులు రావడం శుభ సూచకమన్నారు . ఉన్నత చదువులలో రాణించాలని విద్యార్థినికి సూచించారు. అనంతరం కళాశాల అధ్యాపక బృందం పట్టణంలో పలు వృత్తి వ్యాపార రంగాల ప్రముఖులు కన్నా ఫణీంద్రను సత్కరించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మక్క పార్టీ రామచంద్ర రావు, వేద కళాశాల డైరెక్టర్ చింతాడ రమేష్ , ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మద్ది వెంకటేశ్వరరావు, కాశి, న్యాయవాదులు దివ్య, శ్రీనివాసరావు, ఎపిపి బగ్గి నరసింహారావు, ఎస్ బిజీ విద్యాసంస్థల డైరెక్టర్ మట్ట సుబ్రహ్మణ్యేశ్వర రావు, పట్టణ ప్రముఖులు హీరో హెూండా రాంబాబు, తోట రామ తిరుపతిరావు, సుబ్బయ్య, వెంకట్ స్వర్ణకార సంఘం నాయకులు రంగు నాగభూషణం, విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు వానపాముల రత్నాచార్యులు, చందు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో రుద్రాభిషేకాలు

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని 75 తాళ్లూరు అవధూత అయోధ్య స్వామి ఆశ్రమంలో గురువారం వేద పండితులు ఆదిత్య శర్మ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో మాస శివరాత్రి పురస్కరించుకొని ఉదయం గణపతి పూజతో ప్రారంభించి వివిధ రకాల పూజలతో శివలింగానికి, అయోధ్య స్వామి ఉత్సవ విగ్రహానికి పంచామృత అభిషేకాలు, మహాన్యాస రుద్ర అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక గురువులు స్వతంత్ర భారతి పాల్గొని మాట్లాడారు. అనంతరం భక్తులచే శివ లీల సప్తహం నిర్వహించారు. ఈ కార్యక్రమాల ఆశ్రమం కమిటీ నిర్వాహకులు తాటి కోటేశ్వరమ్మ, రామకృష్ణ, సాయి, సుబ్బారావు, ఈశ్వరమ్మ, జి శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై పశుగ్రాస జొన్న విత్తనాలు

విశాలాంధ్ర- కారంపూడి: పట్టణ పశువైద్యశాల నందు పాడి రైతులకు 75 శాతం సబ్సిడిపై పశుగ్రాస జొన్న విత్తనాలను అందిస్తున్నట్లు పశు వైద్యాధికారి కె పద్మావతి తెలిపారు. ఒక్కో రైతుకు 20 కేజీల వరకు జొన్న విత్తనాలను అందిస్తామన్నారు. విత్తనాలు కావలసిన రైతులు తమ వధార్ నకలును తీసుకొని పశువైద్యశాలలో సంప్రదించాలని తెలిపారు. జంతువుల నుండి మనుషలకు సంక్రమమింత వ్యాధులు సోకకుండా టీకాలు వేయించుకోవాలన్నారు. 3నెలలు వయస్సు నిండిన అన్ని పెంపుడు జంతువు లకు ఉచితంగా టీకాలు వేస్తున్నా మని, కావలసిన వారు పశువైద్యశాలలో సంప్రదించాలని ఆమె కోరారు.

కౌలు రైతు గుర్తింపు కార్డు పొందాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : అర్హత ఉన్న ప్రతి కౌలు రైతు కౌలురైతు గుర్తింపు కార్డులు పొందాలని పల్నాడు జిల్లా వనరుల కేంద్రం జిల్లా శిక్షణ కోఆర్డినేటర్ శివకుమారి అన్నారు. గురువారం మండలంలోని కావూరు గ్రామంలో ఏర్పాటు చేసిన కౌలు రైతు గుర్తింపు కార్డుల అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ కౌలు కార్డు తీసుకోవడం వలన కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి రాయితీలు పొందే అవకాశంతో పాటు ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ప్రభుత్వం ద్వారా సబ్సిడీపై జింకు, జిప్సం ఇప్పించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి టి.శ్రీలత, ఏఈఓ శ్రీనివాసరావు, సీహెచ్ శ్రీలత పాల్గొన్నారు.

ఇన్నర్‌వీల్ క్లబ్ నూతన అధ్యక్షురాలిగా గట్టు సరోజిని

విశాలాంధ్ర-చిలకలూరిపేట : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ వైద్యు రాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ అన్నారు. ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట నూతన ప్రమాణస్వీకార కార్యక్రమం గురువారం రాత్రి పట్టణంలోని పట్టణంలోని రోటరీ కమ్యూనిటీ హాలులో నిర్వహించారు. క్లబ్ నూతన అధ్యక్షురాలుగా డాక్టర్ గట్టు సరోజిని, కార్యదర్శిగా నార్నే జయలక్ష్మి, కార్యవర్గం ప్రమా ణం చేశారు. అనంతరం ప్రముఖ వైద్యులు డాక్టర్ కందిమళ్ల జయమ్మ, డాక్టర్ గట్టు రంగారావు, డాక్టర్ కృష్ణమోహన్‌లను సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఇందిర మారెళ్ల, ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్: రైతులు మేలైన గడ్డిని దానాగా ఉపయోగించాలని పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు పి రామారావు కోరారు. గురువారం సత్తెనపల్లి రూరల్ మండలం నందిగామ గ్రామంలో రైతులకు సబ్సిడీపై గడ్డి విత్తనాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రైతులకు 75శాతం సబ్సిడీపై గడ్డి విత్తనాలను అందిస్తున్నామని రైతులు ఉపయోగించుకోవాలన్నారు. జిల్లాకు 49 టన్నుల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని పశు వైద్యశాలల ద్వారా వీటిని రైతులు పొందవచ్చునని ఆయన కోరారు. కార్యక్రమంలో సహాయ సంచాలకులు ఎన్సిహెచ్ నరసింహులు, పెదమక్కెన పశు వైద్యశాల డాక్టర్ శిరీష, గ్రామ రైతులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-పెదకూరపాడు: గ్రామీణ ప్రాంత ప్రజా సమస్యలు తీర్చేందుకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో మల్లీశ్వరి అన్నారు. మండల కేంద్రమైన పెద్దకూరపాడులో ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్ష వహించిగా ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య మల్లేశ్వరి మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పడినాక మొదటిసారిగా సర్వసభ్య సమావేశం నిర్వహించుకోవడం శుభపరిణామం అన్నారు. వివిధ గ్రామాల సర్పంచులు , ఎంపీటీసీలు మాట్లాడుతూ తాగునీరు, మురుగు కాలవలు నిధులు ఏర్పాటు చేసి గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలని వారన్నారు. ఎంపీపీ మీరయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులపై అధికారులు స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ దృష్టికి తీసుకెళ్లి మరింత నిధులతో అభివృద్ధికి శ్రీకారం చుడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రభాకర్, మండల విద్యాశాఖ అధికారి ఏకుల ప్రసాదరావు, పలు శాఖల అధికారులు తదితరు పాల్గొని ప్రసంగించారు.

పర్యావరణ పరిరక్షణకు చెట్లు నాటాలి

విశాలాంధ్ర-వినుకొండ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు భారతీయ జనతాపార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమం జరిగింది. ప్రకృతి పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ చెట్లు నాటి ప్రకృతి సమతు ల్యాన్ని కాపాడాలని అటవీ సంపద తగ్గిపోవడం వల్ల ఉష్ణతాపం పెరిగి భూగోళం వేడెక్కుతుంది. దీన్ని కాపాడాలంటే చెట్లు పెంచడం తప్ప మరో మార్గం లేదని భావించి మోడీ ప్రతి ఒక్క వ్యక్తి ఒక చెట్టు నాటాలని తమ అమ్మ పేరుతో నాటినట్లయితే దాన్ని సంరక్షిస్తాడని భావించి ఈ పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ యార్లగడ్డ లెనిన్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఆడిటర్ రాఘవులు, జిల్లా ప్రధాన కార్యదర్శి మేడం రమేష్, సీనియర్ నాయకులు చందలూరు వెంకట సుబ్బారావు, జిల్లా కార్యదర్శి శ్రీమతి గొడవర్తి సుజాత, పట్టణ ఉపాధ్యక్షులు సుధా గణేష్ బాబు, గర్రె రామచంద్రరావు, పట్టణ కోశాధికారి దేవతి చిన్న నరసింహారావు, పొత్తూరి రఘు తదితరులు పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.

సమస్యల పరిష్కరించేందుకు కృషి : ఎమ్మెల్యే జీవి

విశాలాంధ్ర-వినుకొండ : జాషువా కళానికేతన్ వారి ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గ డ్రామా డైరెక్టర్స్, డాన్స్ మాస్టర్ల సంఘ సమావేశం, సంఘ మాజీ అధ్యక్షులు పీఐ.కుమార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో డ్రామా డైరెక్టరు, డాన్స్ మాస్టర్ల సమస్యలపై చర్చించారు. జీవి వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి తమ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. శాసనసభ్యులు జీవిని శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. సంఘ అధ్యక్షులు నేలపట్ల హరిబాబు (ఆర్టీసీ), ఉపాధ్యక్షులు అమృతపూడి సాల్మన్ రాజు, కట్టెంపూడి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.